క్లుప్తంగా

నేడు ప్రత్యేక స్పందన

చిట్టమూరు: చిట్టమూరు రెవెన్యూ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి, గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని 23 పంచాయతీలలో ప్రజలు తమ సమస్యలపై అర్జీతో పాటు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, అర్జీపై ఫోన్ నంబర్ నమోదుచేయాలన్నారు.

ఇంటర్వ్యూలు రేపు

గూడూరురూరల్: ఐసీడీఎస్ గూడూరు రూరల్ ప్రాజెక్ట్ పరిధిలోని గూడూరు, చిల్లకూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 31న గూడూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని సీడీపీఓ ఎస్.కె.షంషాద్‌బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు మంగళవారం ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె ప్రకటనలో కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట: మండలంలోని కేసవరంలో భ్రమరాంభిక సమేత మల్లిఖార్జునస్వామి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కడివేడు మాజీ సర్పంచ్ జానకిరాంరెడ్డి, కేసవరం సర్పంచ్, చిట్టేడు సొసైటీ చైర్మన్ ప్రసాద్, గురుస్వామి, ఆలయ ధర్మకర్త విగ్రహాల రఘురామయ్య పాల్గొన్నారు.

సత్ప్రవర్తన రావాలి



సూచనలు ఇస్తున్న ఎస్ఐ

సైదాపురం: మీలో సత్ప్రవర్తన రావాలని ఎస్ఐ ఉమాశంకర్ రౌడీషీటర్లను కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లు, అనుమానితులకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో మీ కారణంగా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆయన రౌడీషీటర్లకు సూచించారు. నడవడిక మార్చుకుని సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు.

కండలేరులో 49.544 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం 49.544 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 1,210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 30, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు 70, హైలెవల్ స్లూయిజ్‌కు 130 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలి

తిరుపతి అర్బన్: ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు టికెట్‌కు సరిపడా చిల్లర ఇవ్వడం లేదని కండక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, రిక్వెస్ట్ స్టాపింగ్‌లో డ్రైవర్లు బస్సులను నిలపడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులకు సహకరించాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేసినా కొందరు పెడచెవిన పెడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికులకు ఆర్టీసీపై గౌరవం పెరిగేలా ఉద్యోగులు నడుచుకోవాలని హితవుపలికారు. తీరుమార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రయాణికులు కూడా టికెట్‌కు సరిపడా చిల్లర తెచ్చుకోవాలని కోరారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

తిరుపతి కల్చరల్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు సీఐటీయూ, రైతు, వ్యవసాయ సంఘాల నేతలు తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆయా సంఘాల నేతల జిల్లా సదస్సు నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ మాట్లాడారు. దేశంలో లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లు పెట్టడం దారుణమన్నారు. మోదీ ప్రజా వ్యతిరేక విధానాలతో దగా చేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా ఇస్తామన్న మాట విస్మరించి మోసం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి జిల్లాలోని కార్మిక వర్గం చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, జిల్లా కోశాధికారి కేఎస్ఎస్.ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు రమణయ్య, గురవమ్మ పాల్గొన్నారు.

అంతరపంటలతో లాభాల బాట

- నిమ్మ, సరుగుడు తోటల్లో అంతరపంటల సాగు



సరుగుడులో అంతర పంటగా సాగవుతున్న మిరప, వంగ మొక్కలు



మిరపలో సాగు చేస్తున్న బంతి పూలు

గూడూరు: దీర్ఘకాలిక పంటల్లో అంతరపంటలను సాగుచేస్తూ రైతులు లాభాలు గడిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత నైసర్గిక స్వరూపంతోపాటు, సాగునీటి వనరుల దృష్ట్యా రైతులు ఎక్కువగా నిమ్మ, మామిడి, సరుగుడు, బొప్పాయి తోటలను సాగుచేస్తుంటారు. ఈ పంటలు దీర్ఘ కాలికమైనవి కావడంతో ఏళ్ల తరబడి పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి..దీంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీంతో ఆ తోటల్లో అంతరపంటలుగా ఈ సీజన్‌లో మిరప, బంతి పంటలను సాగుచేస్తూ రైతులు లాభాలు గడిస్తున్నారు.

డివిజన్ పరిధిలోని గూడూరు రూరల్, సైదాపురం, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో వేలాది ఎకరాల్లో నిమ్మతోపాటు మామిడి, సరుగుడు దీర్ఘ కాలిక పంటలను సాగుచేస్తున్నారు. ముఖ్యంగా నిమ్మ, మామిడి మొక్కలు నాటి సాగు ప్రారంభించాక అవి పెరిగి కాపుకొచ్చే సరికి ఐదేళ్లు పడుతుంది. దీంతో రైతులు ప్రతి ఏటా నీరు కట్టేందుకు, ఎరువులు పెట్టేందుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ ఐదారేళ్లు కూడా రైతులకు ఎలాంటి ఫలసాయం రాదు. దీంతో రైతులు ప్రతి ఏడాది అప్పులు చేసి పంటలను సాగు చేయాల్సిందే. దీంతో ఇటీవల నుంచి రైతులు ఈ దీర్ఘకాలిక పంటల్లో అంతరపంటలుగా సీజన్‌ను బట్టి సాగుచేస్తూ లాభాలు పొందుతున్నారు. అలాగే గూడూరు రూరల్ పరిధిలోని తిప్పవరప్పాడు, సైదాపురం మండలాల్లో అంతరపంటలుగా బొప్పాయి సాగు చేపడుతున్నారు.

మిరప పంట సాగుచేస్తున్నా:



లేత నిమ్మ చెట్ల మధ్య అంతర పంటగా మిరప పంటను సాగు చేస్తున్నాను. దీంతో ఆ పంటకు వేసే ఎరువులు, పిచికారీ చేసే పురుగుమందులు కూడా వృథా కాకుండా ఈ నిమ్మ మొక్కలకు పనిచేస్తున్నాయి. అలాగే నిమ్మ పంట వచ్చే దాకా అంతర పంటల సాగుతో కొంత ఫల సాయం వస్తోంది. – జగన్నాథం

సీజన్‌ను బట్టి సాగుచేస్తా :



నిమ్మ, మామిడి తోటల్లో సీజన్‌ను బట్టి అంతరపంటలను సాగు చేస్తా. లేకుంటే ఆ ఫల సాయం వచ్చే వరకూ ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కొంత సరుగుడులో బంతి మొక్కలను కూడా నాటా. కొంత మేర ఆదాయంవస్తుంది. – బాబు

వరికోత పనులు ముమ్మరం



వరి పంటను కోస్తున్న యంత్రం



అక్కరపాకలో వరి కోత కోస్తున్న మిషన్

ఓజిలి: ఓజిలి గ్రామంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ఎల్డిపైరు కింద వెయ్యి ఎకరాల్లో వరి సాగు చేశారు. సకాలంలో వర్షాలు కురవడంతో పంటలు సాగుచేశారు. పంటలు కోతకు వచ్చాయి. రైతులు వరికోత యంత్రాలతో పంటలను కోస్తున్నారు. అయితే రైతులకు ఆశించిన స్థాయిలో ఫంటలు దిగుబడి రాలేదు. ఎకరా వరికి 15 నుంచి 20 బస్తాలు దిగుబడి వస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. దళారులను నమ్మి మోస పోవద్దని తెలియజేస్తున్నారు.

దొరవారిసత్రం: మండలంలో వారం రోజుల నుంచి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈసారి రైతుల శ్రమకు తగ్గట్లు ఫలితం వచ్చినట్లు పలువురు రైతులు ఆనందంలో ఉన్నారు. ప్రస్తుతం ఎకరాకు 25నుంచి 30 బస్తాల వరకు దిగుబడులు వస్తున్నాయని రైతుల తెలిపారు.

నేటి నుంచి భావనారుషి తిరునాళ్లు

వెంకటగిరి: పద్మశాలీయుల కులదైవం భద్రావతి సమేత భావనారుషి స్వామివారి తిరునాళ్లు సోమవారం నుంచి పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆయా దేవస్థానాల్లో వైభవంగా నిర్వహించనున్నారు. సోమవారం రాత్రి 7.30గంటలకు కలశస్థాపన, మంగళవారం కలశపూజ, కలశాల గ్రామోత్సవం, అదేరోజు మధ్యాహ్నం మహానైవేద్యం, 1వ తేదీ బుధవారం భద్రావతిసమేత భావనారుషి స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహిస్తారు. 2న ఉదయం పులికి ఆహారం కార్యక్రమంలో తిరునాళ్లు పూర్తవుతుంది.

ముస్తాబవుతున్న ఆలయాలు..

పట్టణంలో మల్లమ్మగుడివీధి, మనులాలపేట, బంగారుపేట, ఎన్‌టీఆర్‌కాలనీ, ఉపాధ్యాయనగర్, సాలెవీధి, మూలసాలెవీధి ప్రాంతాల్లోని భావనారుషి స్వామివార్ల ఆలయాలు తిరునాళ్ల కోసం ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు.

ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

కోట: మండలంలో వరి సాగు ఆశాజనకంగా ఉందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని కేసవరం, వంజివాక, కొక్కుపాడు, గూడలి రైతుభరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని, ఈ–క్రాప్‌లో నమోదైన వారు ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ నమోదైన వారికే ప్రభుత్వం రాయితీ అందుతుందని తెలిపారు. ఈ ఏడాది ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు కల్పిస్తుందని చెప్పారు. అనంతరం రైతులకు ఈకేవైసీ నమోదుపై అవగాహన కల్పించారు. ఏడీఏ ధనుంజయరెడ్డి, ఏఓ నిరంజన్‌కుమార్ పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ అనే రెండు కోర్సులకు ఉచితంగా శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి శ్యామ్‌మోహన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాలను మెరుగుపరచి, వారికి ఉపాధి అవకాశాలు, జీవనాధారం కల్పించే క్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రతి నియోజకవర్గంలోనూ స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గూడూరు ఐటీఐ కళాశాలను స్కిల్ హబ్‌గా ఎంపిక చేశారని తెలిపారు. ఈ మేరకు పై రెండు కోర్సుల్లోనూ శిక్షణ పొందేందుకు ఆశక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 7799300659 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన కోరారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

రాపూరు: రాపూరు మాధవ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్‌లో రాపూరు మాధవ స్కూల్ 10వ తరగతి విద్యార్థి అహిల్ అహ్మద్ ప్రథమ స్థానం సాధించినట్లు రాపూరు అపస్మ సర్కిల్ అధ్యక్షుడు మునీంద్రరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు నెల్లూరుకు చెందిన మనోహర్ రెడ్డి మెమోరియల్ వారు ప్రతి ఏడాది మూడు మండలాల స్థాయిలో ఈ టాలెంట్ పోటీలు నిర్వహిస్తారని అందులో విజేతలకు బహుమతులు అందిస్తారని అలాగే జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రథమ బహుమతి రాపూరుకు చెందిన అహిల్ అహ్మద్, ద్వితీయ బహుమతి కలువాయికి చెందిన కీర్తన, తృతీయ బహుమతి రాపూరుకు చెందిన మహిత సాధించారని వివరించారు. జాయింట్ సెక్రటరీ శివకుమార్, శ్రీహరి పాల్గొన్నారు.

క్రికెట్ విజేత తిరుపతిగారిపల్లి



తిరుపతిగారిపల్లి జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న చేవూరు విజయమోహన్‌రెడ్డి

గూడూరురూరల్: మండలంలోని నెర్నూరు గ్రామ యువత ఆధ్వర్యంలో యంగ్ స్టార్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నెర్నూరు, తిరుపతిగారిపల్లి జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్‌కు దిగిన తిరుపతిగారిపల్లి జట్టు 10 ఓవర్లలో 83 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన నెర్నూరు జట్టు 53 పరుగులకే ఆలౌటైంది. దీంతో తిరుపతిగారిపల్లి జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ చేవూరు విజయమోహన్‌రెడ్డి హాజరయ్యారు. విజేతగా నిలిచిన తిరుపతిగారిపల్లి జట్టుకు రూ.10వేల నగదు, షీల్డ్‌లు అందజేశారు. అదేవిధంగా రన్నర్స్‌గా నిలిచిన నెర్నూరు జట్టుకు రూ.5వేల నగదు, షీల్డ్‌లను అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు కృష్ణబాబు, సురేంద్రబాబు, పెంచల్‌రావు, హరినాథ్, దాసరి శ్రీనివాసులు, సూరబత్తిన సురేంద్ర, వెంకటేశ్వర్లు, నోసిన కిరణ్ పాల్గొన్నారు.

నరసింగాపురం రైల్వే బ్రిడ్జి పరిశీలన



శ్రీవారిమెట్టు మార్గంలోని చెట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

చంద్రగిరి: మండలంలోని నరసింగాపురం వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జిని ఆదివారం కలెక్టర్ వెంకటరమణారెడ్డి పరిశీలించారు. ఇటీవల రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఎన్‌హెచ్ అధికారులు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. ఈ క్రమంలో పచ్చని చెట్లను తొలగించారంటూ ఓ వ్యక్తి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశాడు. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఆదివారం కలెక్టర్ ఆర్డీఓ కనకనరసారెడ్డి, ఆర్అండ్‌బీ అధికారి సుధాకర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులతో కలిసి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, శ్రీవారిమెట్టు మార్గాల్లో తొలగించిన చెట్లను పరిశీలించారు. ఈ మేరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు నివేదిక అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, డీటీ మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం



గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పూడేరు గ్రామంలో ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామితో కలిసి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను ప్రారంభించారు. అదేవిధంగా రూ. 36లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ శుద్ధ తాగునీరు అందించే పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల వ్యవహరించిన తీరు, ఇప్పటి జగనన్న ప్రభుత్వ పనితీరులో తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసిన విషయాలను ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఎన్నికలముందు చెప్పిన నవరత్నాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. దళారి వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గతంలో ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో జాగ్రత్తలు చేపట్టి ప్రజాప్రస్థాన యాత్ర చేపట్టారన్నారు. అయితే చంద్రబాబునాయుడు, పప్పు నాయుడుతోపాటు దత్తపుత్రుడు చేస్తున్న యాత్రలకు కీడు సంకిస్తున్న విషయాలను ఎమ్మెల్యే గుర్తుచేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోనే ఎన్నో కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమానికి బాసటగా నిలుస్తున్న సీఎం జగనన్నకు అందరి ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే కోరారు. పూడేరు గ్రామ సమీపంలోని అటవీ భూముల్లో గత నలభై ఏళ్లగా సీజేఎఫ్ భూములు సాగుచేసుకుంటున్న 26మంది గిరిజనులకు వారి భూములపై పూర్తి హక్కు కల్పిస్తూ పట్టాలను డిప్యూటీ సీఎంతో నారాయణస్వామితోపాటు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అందజేశారు. గిరిజన కుటుంబాలు సీఎం జగనన్నతోపాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఎన్‌డీసీసీబీ నెల్లూరు జిల్లా చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ పరిశీలకులు మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కటకం జయరామయ్య, కె. చెంచయ్య, రాధాకిషోర్‌యాదవ్, రాజేష్, చంద్రారెడ్డి, పి రాహుల్, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, పెళ్లకూరు పార్టీ అధ్యక్షులు మారాబత్తిన సుధాకర్, నేతలు సిద్ధయ్య, పూడేరు సర్పంచ్ పులి శాంతమ్మ, వెంకటేశ్వర్లు, బాలు పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలనలో సుభిక్షంగా ప్రజలు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే కిలివేటి

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర డిప్యూటి సీఎం కె.నారాయణ స్వామి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. పూడేరు గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతో కలిసి డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొన్నారు. గ్రామస్తులు డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేకు గజమాలలు వేసి కర్పూరా హారతులతో స్వాగతం పలికారు. వారిద్దరు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. గ్రామస్తులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ పులి శాంతమ్మ, ఎంపీపీ కురుగొంఢ ధనలక్ష్మి, నేతలు శిరసనంబేటి చైతన్యకృష్ణారెడ్డి, అరవపేరిమిడి సర్పంచ్ ఆర్ వీరశంకర్, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, వైఎస్సార్ క్రాంతి పథం ఏసీ మురళి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం



బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న దాత

చిట్టమూరు: తమిళనాడు ఆరంబాకం గ్రామానికి చెందిన యువకుడు షేక్ తమిన్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండడంతో ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లాకు చెందిన చిట్టమూరు మండలం వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఆరంబాకానికి చెందిన తమిన్ తాను కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్‌పై ఉన్నానని ట్రస్టు చైర్మన్ రహంతుల్లాకు తెలియజేశారు. దీంతో స్పందించిన చైర్మన్ మల్లాం గ్రామానికి చెందిన దాత షేక్ షమీరాకు విషయం తెలియజేశారు. దీంతో షమీరా ఆరంబాకం వెళ్లి కిడ్నీ బాధితుడికి రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు.

ఐక్యతతోనే శక్తిగా ఎదుగుతాం



రాపూరు: చెక్కును అందజేస్తున్న లీలాకృష్ణ యాదవ్

రాపూరు: యాదవులు ఐక్యతగా ఉంటేనే శక్తిగా ఎదగగలరని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఉల్లిపాయల లీలా కృష్ణయాదవ్ పేర్కొన్నారు. రాపూరు షాదీమంజిల్‌లో ఆదివారం యాదవ యువత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యాదవులు విద్య, వ్యాపార, వైద్య, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. పెంచలకోనలోని యాదవ సత్రం అభివృద్ధికి రూ.10 లక్షల చెక్కును సత్రం నిర్వాహకులు కండే వెంకయ్యకు అందించారు. మండలంలోని యాదవులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ సేవలో న్యాయమూర్తి



న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

చిల్లకూరు: తూర్పుకనుపూరులో వెలసియున్న ముత్యాలమ్మ సేవలో ఆదివారం గూడూరు కోర్టు న్యాయమూర్తి లోకనాథంకు దేవదాయశాఖాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. గూడూరు అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి లోకనాథం కుటుంబంతో కలిసి ముత్యాలమ్మను దర్శించుకునేందుకు వెళ్లారు. ఆలయ ఈఓ నవీన్‌కుమార్ న్యాయమూర్తికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, దర్శనం చేయించి శేష వస్త్రాలతో సత్కరించారు. మార్చి13వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించే జాతరకు రావాలని న్యాయమూర్తిని ఈఓ నవీన్‌కుమార్ కోరారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
కావలి బ్రాంచి, కావలి మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
ఇ-మెయిల్ : sbi.00858@sbi.co.in

స్వాధీనత ప్రకటన

(అనుబంధం-IV) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

[illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ [illegible] 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో [illegible] సెక్షన్ 13(12) క్రింద [illegible] **భారతీయ స్టేట్ బ్యాంక్, కావలి బ్రాంచి, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా** [illegible] నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.09.10.2022 నాటికి రూ.6,89,567/- (అక్షరాల ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.10.10.2022** నుండి [illegible] **ఖాతా నెం.32188904957 (హెచ్.ఎల్.ఎల్) ఋణగ్రహీత : శ్రీ మల్లిశెట్టి రాము, తండ్రి. చంద్రయ్య,** డోర్ నెం.09-02-7బి, [illegible] కావలి, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా వారిని కోరుతూ **తేది.09.10.2022 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు. డిమాండ్ నోటీసును ఋణగ్రహీత అంగీకరించలేదు. [illegible] నోటీసును తేది.22.11.2022 న (సాక్షి & డెక్కన్ క్రానికల్) దినపత్రికలలో ప్రచురించినారు.

ఋణగ్రహీతలు సదరు బకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. [illegible] 13(4) క్రింద [illegible] **శ్రీ మల్లిశెట్టి రాము, తండ్రి. చంద్రయ్య** [illegible] **తేది.25.01.2023 న స్వాధీనం** చేసుకున్నారు.

[illegible] **తేది.25.01.2023 నాటికి రూ.7,19,633/-** (అక్షరాల ఏడు లక్షల [illegible] రూపాయలు మాత్రమే) [illegible] **భారతీయ స్టేట్ బ్యాంక్ కావలి బ్రాంచి, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

దస్తావేజు నెం.990/2012, తేది.20.04.2012 ప్రకారం శ్రీ మల్లిశెట్టి రాము, తండ్రి. చంద్రయ్య గారి పేరున గలదు.

ఎ-షెడ్యూల్ : [illegible] కావలి మున్సిపాలిటీ, కావలి బిట్-2, సర్వే నెం.1104, కావలి టౌన్, 1వ వార్డు, శివాలయం వీధి [illegible] డోర్ నెం.1-3-13, 1-3-14ఎ మరియు 1-3-14బి లో ఉన్న 1011.31 చ.గజలు [illegible] హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : [illegible] పడమర : [illegible] ఉత్తరం : [illegible]

ఈ పై [illegible] మొత్తం విస్తీర్ణం 1011.31 చ.గజలు [illegible] 29 చ.గజలు [illegible]

బి-షెడ్యూల్ : [illegible] కావలి మున్సిపాలిటీ, కావలి బిట్-2, సర్వే నెం.1104, కావలి టౌన్, 1వ వార్డు, శివాలయం వీధి [illegible] డోర్ నెం.1-3-13, 1-3-14ఎ మరియు 1-3-14బి లో ఉన్న 1011.31 చ.గజలు [illegible] 1174 చ.అ.లు [illegible] ఫ్లాట్ నెం.607 [illegible] ఫ్లాట్ నెం.607 [illegible] **హద్దులు : తూర్పు :** [illegible] **దక్షిణం :** కారిడార్, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

తేది : 25.01.2023
ప్రదేశం : కావలి

సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్, కావలి బ్రాంచి